బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ

నవాబ్‌పేట, ఫిబ్రవరి 26 : మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాంరెడ్డి కుటుంబాన్ని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. రాంరెడ్డి భార్య అరుణమ్మ సోమవారం ఉదయం తన ఇంట్లో హఠాత్తుగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి రుద్రారం గ్రామానికి చేరుకొని అరుణమ్మ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం రాంరెడ్డితోపాటు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎంపీ వెంట నాయకులు కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణగౌడ్ ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కొత్తమొల్గరలో పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

భూత్పూర్, ఫిబ్రవరి 26 : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని వెల్కిచర్లలో రూ.10 వేలతో, భట్టుపల్లిలో రూ.3లక్షలు, కొత్తమొల్గరలో రూ.6లక్షలు, పోతులమడుగులో రూ.8లక్షలు, అన్నాసాగర్‌లో రూ.10లక్షలతో సీసీరోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, ఏఈ-పీఆర్ స్వామి, ఎంపీవో శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, గోవర్ధన్‌గౌడ్, హర్యానాయక్, లక్ష్మీకాంత్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

దామరగిద్ద, ఫిబ్రవరి 26 : మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి 117 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, నాయకులు మసాలా బాల్ రెడ్డి, పరిపూర్ణం, ఎంపీటీసీ ఆంజనేయులు, ఖాజామియా పాల్గొన్నారు.

నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం..

జడ్చర్ల, ఫిబ్రవరి 26 : బాదేపల్లి మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో నిర్మించిన రైతుబజార్ నిర్మాణంపై, నిర్మాణ వ్యయంపై సాక్ష్యాధారాలు లేకుండా తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ పార్టీ వారు గత ప్రభుత్వంపై బట్టకాల్చి మీదపడేసే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు ప్రణీల్‌చందర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. వారు అన్నదానికి దానికి వివరణగా రైతు బజార్ని నిర్మాణానికి అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ రూ. 1,25కోట్లు మంజూరు అయ్యావని, అందులో నుంచి పనులు పూర్తయిన తర్వాత చేసిన పనులకు గాను రూ.58,21,000 మాత్రమే కాంట్రాక్టర్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. దీనికి సంబంధించిన అవగాహన లేకుండా రూ.మూడు కోట్ల 75లక్షలు మంజూరు అయ్యావని, కోటిరూపాయల పని జరిగిందని, మిగతా రెండు కోట్లు పక్కదారి పట్టినవని నిరాధారమైన ఆరోపణలు చేయడం జరిగిందన్నారు. జడ్చర్ల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, గత ప్రభుత్వంలో పెద్దలు ప్రభుత్వ ధనాన్ని పూర్తిస్థాయిలో ఆదా చేశారన్న దాని కి ఇదొక నిదర్శనమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని ప్రజలు గమనించాలని కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Ramasamudram Village కి చెందిన Raghavendra S/o Yellappa, age 35 years, Occ: Business, R/o H.No.5-63, Ramasamudram village, Makthal Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower,** Smt. Yadava Radhika W/o Raghavendra, age 29 years, Occ: Housewife, R/o H.No.5-63, Ramasamudram Village, Makthal Mandal, Narayanpet Dist., **Co-Borrowers / Prop. Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing No.5-63, constructed in residential, plot admeasuring 155.55 Sq.Yrds., plinth area 870.00 SFT., situated at Ramasamudram / Madanpalli Village Shivara of Makthal Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** BT Road, **West:** Open plot of P. Laxmnanna, **North:** 18 Ft Road, **South:** House of Y. Venugopal.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

పల్లీమెషిన్‌లో పడి మహిళ మృతి

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 26 : మండలంలోని చిన్న ఆదిరాల గ్రామంలో ఓ మహిళ ప్రమాదవశాత్తు పల్లీ మెషిన్‌లో పడి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చిన్న ఆదిరాల గ్రామంలో జ్యోతి(50) మహిళా రైతు తన వ్యవసాయ పొలంలో పండించిన పల్లిపంటను మిషన్‌లో వేస్తుండగా ప్రమాదవశాత్తు ఆమె చీరకొంగు మెషిన్ చక్రానికి చుట్టుకొంది. దీంతో ఆమె పల్లిమిషన్‌లో పడి తీవ్రగాయాలతో అక్కడిక్కడే మృతి చెందింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు జడ్చర్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Wanaparthy కి చెందిన Chand Mohammed S/o Khaleel Hussain Mohammed, aged 35 years, Occ: Business, R/o H.No.42-31/3, Sainagar Colony, Wanaparthy - **Applicant / Borrower,** Nusrath Sulthana W/o Chand Mohammed, aged 35 years, Occ: House hold, R/o H.No.42-31/3, Sainagar Colony, Wanaparthy - **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

Residential house plot No.13, extent 200 Sq.Yards, in Sy.No.52/A, situated within the limits of Allipur Village, Mahabubnagar Mandal & Dist., **Bounded by: East:** 30 Ft. Road, **West:** Plot No.12, **North:** Plot No. 9, **South:** 20 Ft. Road.

K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Mohammed Abdul Hafeez S/o Mohd. Abdul Azeez, aged 33 years, Occ: Business, R/o H.NO.1-7-258/1, TD Gutta, Mahabubnagar - **Applicant / Borrower,** Meharunnisa W/o Mohd. Abdul Azeez, aged 54 years, Occ: House hold, R/o H.No.1-7-258/1, TD Gutta, Mahabubnagar - **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతర రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

Residential house No.1-7-258/1, along with open place an extent 350 Sq.yards, RCC roof plinth area 465 Sq.fts., AC sheets roof 1030 Sq.fts., situated within the limits of kosgi road, (Khaleel Chowk), Mahabubnagar Municipality, **Bounded by: East:** 3.9 ft. sheri and House of Javeed, **West:** Road and house of Narayana, **North:** 2 ft. sheri and houses of Ali Chavush and Shankaraiah, **South:** Common wall of Narayana house, Sheri, Houses of Ramulu and Mohd. Khaja.

K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

ప్రతి ఎకరాకూ సాగునీరు అందిస్తాం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్/మక్తల్‌టౌన్/మాగనూరు/కృష్ణ, ఫిబ్రవరి 26 : నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీటిని అందించి ఊట్కూర్ మండలాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 69 అమలు చేసిందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో 103మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం చేయూతనందించాలనే లక్ష్యంతో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.10 లక్షలతో ఆరోగ్యశ్రీ పథకం ఇప్పటికే అమలు చేశామని, త్వరలో పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 వంటగ్యాస్ సౌకర్యం అమల్లోకి వస్తుందని చెప్పారు. అదేవిధంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సోమవారం ఉదయం మక్తల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని 181మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మాగనూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కృష్ణ మండలకేంద్రంలోని రైతు వేదికలో సోమవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై 121 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, వైస్ ఎంపీపీ ఎ ల్లాగౌడ్, తాసీల్దార్ మమత, ఎంపీటీసీ హన్మంతు, ఆర్ఐ రాఘవేంద్రారెడ్డి, తాసీల్దార్ సువర్ణారాజ్, ఎంపీపీ శ్యామలమ్మ, వైస్ఎంపీపీ తిప్పయ్య, తాసీల్దార్ సతీశ్‌కుమార్, డీటీ సు రేశ్, ఆర్ఐ శ్రీశైలం, ఎంపీపీ పూర్ణిమపాటిల్, ఎంపీడీవో జానయ్య, తాసీల్దార్ దయాకర్‌రెడ్డి ఉన్నారు.

మక్తల్‌టౌన్ : మక్తల్‌లో లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26 : వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. సోమవారం జిల్లా అధికారుల సమీకృత కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. తాగునీటి సమస్యపై యాక్షన్ ప్లాన్ రూపొందించమన్నారు. తాగునీరు సమస్య ఉన్న గ్రామాల, హ్యాబిటేషన్‌లలో బోర్ ఎల్స్ ఫ్లషింగ్ డిసెనింగ్, మోటర్స్ రిపేర్ ఉంటే అందుబాటులో ఉన్న నిధులతో పనులు చేపట్టాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని చెప్పారు. అనంతరం జిల్లాలో ఈ-ఫైలింగ్, ప్రజావాణి, సీఎం కార్యాలయ పెండింగ్ ఫిర్యాదులు సమీక్షించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో రాఘవేంద్రరావు, డీఆర్‌డీవో నర్సింహులు తదితరులు ఉన్నారు.

3న పల్స్ పోలియో

పోలియో రహిత సమాజం నిర్మాణం కోసం మార్చి 3న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రవినాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. జిల్లాలో రూరల్ ప్రాంతం లో 583, అర్బన్‌లో 93 పోలియో కేంద్రాలు, 24మొబైల్ టీంలు ఏర్పాటు చేశామన్నారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్‌వాడీ సిబ్బందితో అధికారులు సమన్వయం చేసుకొని అందరికీ పోలియో చుక్కలు వేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రాఘవేంద్రరావు, డీఆర్‌డీవో నర్సింహులు, ఇమ్యునైజేషన్ అధికారి శంకర్ ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

జడ్చర్ల మండలం ఉద్దండాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీపతి హైదరాబాద్‌లో కూలి పని నిమిత్తం వలస వెళ్లాడు. ఒక హత్య కేసు లో సంబంధం లేకుండా ముద్దాయిగా నిలబడ్డాడు. ఇతనికి జీవిత ఖైదుగా రంగారెడ్డి జిల్లా కోర్టు గతంలో తీర్పు నిచ్చింది. ఈ కోర్టు తీర్పుతో ఏడేండ్ల పాటు జైలు శిక్ష అనుభవించారు. పై కోర్టులో అపీలుకు వెళ్లడంతో హైకోర్టు తీర్పుతో శిక్షను రద్దు చేస్తూ తీర్పు నిచ్చింది. ఈ సమయంలో అతని కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేక అతని భార్య పిల్లల పోషణకు ఇల్లు అమ్ముకొని ఇబ్బంది పడ్డారు. ఎంతో ఇబ్బందులతో వారి కుటుంబ సభ్యులు జీవనం సాగిస్తూ వచ్చారు. ఈ క్రమంలో లక్ష్మీపతి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించి తమ ఆవేదనను కలెక్టర్‌కు తెలియజేశారు. స్పందించిన కలెక్టర్ తన దగ్గర ఉన్న నిధుల నుంచి అతను కిరాణా షాపును ఏర్పాటు చేసుకునేందుకు గానూ రూ.లక్ష ఆర్థికసాయం అందించారు.

జింక పిల్లను అప్పగించిన పోలీసులు

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 26 : కుక్కల దాడిలో గాయపడిన జింక పిల్లను అడ్డాకుల పోలీసులు రక్షించి అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు కథనం మేరకు అడ్డాకుల మండలం చిన్నమునగల్‌చేడ్ గ్రామ శివారులో సోమవారం ఊర కుక్కలు జింక పిల్లను తరిమి గాయపరిచాయి. గమనించిన గ్రామస్తులు కుక్కలను తరిమి అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులుకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆ జింక పిల్లను రక్షించి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి స్థానిక పశువైద్యాధికారి రాజేశ్‌ఖన్నాతో ప్రథమి చికిత్స చేయించారు. అనంతరం ఆటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ నిరంజన్‌కు జింక పిల్లను అప్పగించారు. జింక పిల్లను మహబూబ్‌గర్ జిల్లా కేంద్రంలోని పిల్లల మర్రికి తరలించనున్నట్లు తెలిపారు.

జిల్లా పరిశోధకులకు జాతీయ స్థాయి పురస్కారాలు

పాలమూరు, ఫిబ్రవరి 26 : పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ పరిశోధకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, వెల్దండ వెంకటేశ్వరరావు జాతీయ ఎక్సలెన్సీ పురస్కారాలు పొందారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వారికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పురస్కారాలు అందజేశారు. వీరిని జిల్లాకు చెందిన ప్రముఖులు అభినందించారు.

గెస్ట్ ఫ్యాకల్టీలను తొలగించాలి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 26 : మండలంలోని యన్మన్‌గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్వరలో ప్రారంభంకానున్న ఇంటర్మీడియెట్ పరీక్షల విధుల నుంచి గెస్ట్ ఫ్యాకల్టీలను తొలగించాలని తెలంగాణ సామాజిక సమితి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీరామ్‌నరేశ్ కోరారు. ఈ విషయమై ఆయన డీఐఈవోకు సోమవారం జిల్లా కేంద్రంలో వినతిపత్రం సమర్పించారు. యన్మన్‌గండ్ల కళాశాలలో గెస్ట్ లెక్చరర్లను పెట్టడంతో మాస్ కాపీయింగ్‌కు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26 : ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులు, యువతీయువకులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. సోమవారం ఆర్‌బీఐ ఆధ్వర్యంలో సోమవారం నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్‌లోని సమీకృత సమావేశ మందిరంలో వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లు, వీడియోలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతా తెరవడం, విద్యా రుణం బ్యాంకు నుంచి పొందే అంశాలపై పోస్టర్లు, వీడియోలు రూపొందించినట్లు వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 6:30 గంటలకు 2కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో రవికుమార్, జెడ్పీ సీఈవో రాఘవేంద్రరావు, డీఆర్‌డీవో నర్సింహులు, ఎల్‌డీఎం భాస్కర్, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ అనిల్‌కుమార్, ఏపీజీవీబీ రీజినల్ మేనేజర్ రవికిశోర్‌రెడ్డి, యూబీ ఐఏజీఎం మూర్తి, పీఎస్‌బీ మేనేజర్ అనిల్, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ విజయప్రభ తదితరులు ఉన్నారు.

ఫిర్యాదులను పరిష్కరించాలి

ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ర వినాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించా రు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు కలెక్టరేట్ ఎదుట వారు నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రజలు తమ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించిగా సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

స్వామివారికి దర్బారుసేవ నిర్వహిస్తున్న అర్చకులు

పాలమూరు, ఫిబ్రవరి 26 : పేదల తిరుపతి మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతసేవ, ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారికి కోనేరులో అవబృధస్నానం నిర్వహించారు. అదే విధంగా రాత్రి స్వామివారికి వేదమంత్రాలతో పురోహితులే దర్బారుసేవ వైభవంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారికి తలనీలాలు, దాసంగాలతో మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అళహరి మధుసూదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు, పర్యవేక్షకులు నిత్యానందచారి, పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, ఫిబ్రవరి 26 : జడ్చర్ల లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఐదురోజులుగా కొనసాగుతన్నాయి. సోమవారం ఉదయం వేదపండితులు సుదీంద్రాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకంతో పాటు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని వెంకటేశ్వర గానామృతం వారిచే భజనా కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా గోవింద నామస్మరణం, సంగీతం, ప్రదోషపూజల అనంతరం మహా మంగళహారతి ఇచ్చారు. రాత్రి 9గంటలకు గజవాహనసేవ నిర్వహించారు.

ప్రమాదవశాత్తు కుంటలోపడి బాలుడు మృతి

- బాలిక పరిస్థితి విషమం

ధన్వాడ, ఫిబ్రవరి 26 : ప్రమాదవశాత్తు కుంటలో పడి బాలుడు మృతి చెందగా బాలిక పరిస్థితి విషమంగా మారిన ఘటన ధన్వాడ మండలం రాంకిష్టయ్యపల్లిలో సోమవారం చోటుచేసుకున్నది. ఎస్సై రమేశ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాంకిష్టయ్యపల్లికి చెందిన వరలక్ష్మి తన కూతురు ఆరాధ్య(5), కుమారుడు కార్తీక్‌రెడ్డి(4)తో కలిసి తమ తల్లిదండ్రుల గ్రామమైన కొండపల్లికి వెళ్తుండగా గ్రామ శివారులో బాలుడికి దప్పిక కావడంతో నీళ్లు తాగించేందుకు కుంట దగ్గరకు వెళ్లింది. బాలుడికి నీరు తాపుతుండగా బాలిక ఆరాధ్య నీళ్లలో పడగా తల్లి వరలక్ష్మి బాలికను కాపాడేందుకు నీటిలోకి దిగగా కొడుకు సైతం నీళ్లలో పడ్డాడు. కూతురును బయటకు తీసేలోపు కొడుకు నీటిలో మునిగిపోయాడు. కాపాడేందుకు ప్రయత్నించినా కార్తీక్‌రెడ్డి అప్పటికే మృతి చెందినట్లు తల్లి తెలిపారు. ఆరాధ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానకు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలి

- ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి

ఆర్టీసీ ఉద్యోగులను అభినందిస్తున్న ఆర్ఎం శ్రీదేవి

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 26 : ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలని మహబూబ్‌నగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీదేవి అన్నారు. మేడారం, మన్యంకొండ, గంగాపురం జాతరలో నిబద్ధతతో పనిచేసిన ఉద్యోగులను సోమవారం ఆర్ఎం అభినందించారు. అంతకుముందు ఆర్టీసీ ఎండీ సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే శ్రీశైలం స్పెషల్ ఆపరేషన్‌ను ఉద్యోగులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం శ్యామల, డిపో మేనేజర్ సుజాత, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవినీతి

కోయిలకొండ, ఫిబ్రవరి 26 : మండలంలో 2022 ఏప్రిల్ 1నుంచి మార్చి 2023 వరకు నిర్వహించిన రూ.3కోట్ల 95 లక్షల ఉపాధి పనుల్లో రూ. 30వేల అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీలో అధికారులు గుర్తించారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సామాజిక తనఖీలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన వివరాలను అధికారులు వెల్లడించారు.

బడ్జెట్ సమావేశం వాయిదా

నారాయణపేట, ఫిబ్రవరి 26 : నారాయణపేట బడ్జెట్ సమావేశం కోరం లేక వాయిదా పడింది. నాలుగు సంవత్సరాల కాలంలో కోరం లేక వాయిదా పడటం ఇదే మొదటి సారి. 2023-24 ఏడాది మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని సోమవారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కనీస కోరం లేక సభ్యులు హాజరు కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సునీత ప్రకటించారు.

ఉద్యోగాల దరఖాస్తులకు ఆహ్వానం

నారాయణపేట, ఫిబ్రవరి 26 : నారాయణపేట జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాంలో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్యలక్ష్మి సోమవారం ప్రకటనలో తెలిపారు. చైల్డ్ హెల్త్‌లో వీసీసీఎం ఒక పోస్టు, సీపీహెచ్‌సీలో ఎంఎల్‌హెచ్‌పీ 6 పోస్టులు, ఐడీఎస్‌సీ ఒక పోస్టు, మెటర్నల్ హెల్త్‌లో స్టాఫ్‌నర్స్ 4పోస్టులు, ఎన్‌సీడీ స్టాఫ్‌నర్స్ 21, ఎన్‌యూహెచ్ ఎంలో ఏఎన్ఎం ఒక పోస్టు, మెడికల్ ఆఫీసర్ ఒక పోస్టు, సపోర్టింగ్ స్టాఫ్ ఒక పోస్టు, పల్లిటివ్ కేర్‌లో ఫిజీషియన్ ఒక పోస్టుకు ఈ నెల 28వ తేదీ ఉదయం 11గంటల నుంచి 8 తేదీ మార్చి 2024 సాయంత్రం 5 గంటల వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థా